
చెన్నూర్ : కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న బీఆర్ఎస్ నాయకులు


కోటపల్లి : రొయ్యలపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


చెన్నూర్ రూరల్ : సుద్దాలలో ప్రచారంలో పాల్గొన్న జడ్పీటీసీ, ఎంపీపీ, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ ఎంపీపీ


రామకృష్ణాపూర్ : బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్

## భీమారం మండలం ఏర్పాటు చేశాం..

# మరింత అభివృద్ధి చేస్తాం

- ఇతర పార్టీలకు ఇక్కడ చోటు లేదు
- వివేక్ డబ్బుతో రాజకీయం చేస్తున్నారు
- చెన్నూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బాల్క సుమన్


భీమారం : నాయకులతో కలిసి అభివాదం చేస్తున్న ప్రభుత్వ విప్ బాల్క సుమన్

భీమారం, నవంబర్ 16 : భీమారం మండలం అంటేనే బీఆర్ఎస్ మండలమని. తాను ఎంపీగా ఉన్నప్పుడు మండలాన్ని ఏర్పాటు చేశానని చెన్నూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్ స్పష్టం చేశారు. భీమారం మండల కేంద్రంలో పద్మశాలీ కాలనీలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుడిమల్ల వెంకటమేస్త్రీ, ఆయనతో పాటు మండలానికి చెందిన పలువురు కార్యకర్తలు బీఆర్ఎస్ చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి విప్ బాల్క సుమన్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకటమేస్త్రీని విప్ బాల్క సుమన్ అభినందించారు. వందలాది మంది కార్యకర్తలతో మేస్త్రీ మన బీఆర్ఎస్ పార్టీలోకి రావడం మరింత బలాన్ని ఇచ్చిందని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. యువతకు గ్రౌండ్ ఏర్పాటుకు గతంలో ఇచ్చిన హామీని నేరవేరుస్తానని తెలిపారు. పద్మశాలీ భవనం, అంబేద్కర్ కమ్యూనిటీ భవనాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. తాను గెలిస్తే భీమారం శివారు ప్రాంతంలో ఉన్న 21 సర్వే నంబర్‌లో భూములు లాక్కుంటారని ప్రచారం జరుగుతుందని దాంట్లో వాస్తవం లేదని తెలిపారు. కొత్తగూడిసెలలో ఉన్న ప్రతి ఒక్కరికీ పట్టాలు మంజూరు చేస్తామని తెలిపారు. వివేక్ డబ్బుల సంచులతో తిరుగుతున్నారని ఆ డబ్బులు మా దగ్గర లేవని ప్రేమ అభిమానం మాత్రమే మా వద్ద ఉందని తెలిపారు. అనంతరం వెంకటమేస్త్రీ గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గద్దెరాంరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సరోత్తరెడ్డి, చెన్నూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా రాజ్ కుమార్ నాయక్, మాజీ జడ్పీటీసీ జర్పుల రాజ్ కుమార్ నాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసరి మధునయ్యా, వేముల శ్రీకాంత్ గౌడ్, వేముల ప్రణీత్ గౌడ్, బండి సంపత్, కట్ట నాగరాజు, వార్డు నంబర్లు, 7 వేల మంది ప్రజలు పాల్గొన్నారు.

**కోటపల్లి మండలంలో..**

కోటపల్లి, నవంబర్ 16 : కోటపల్లి మండలంలో రొయ్యలపల్లిలో సర్పంచ్ ఓంకారి రజిత ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరప్రతాలను పంచి బాల్క సుమన్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు గోమాస మురళీ కృష్ణ, రమేశ్‌గౌడ్, సాదిక్, వెంకటస్వామి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటు వేయండి**

చెన్నూర్, నవంబర్ 16: ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మరో సారి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని పలువురు బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. చెన్నూర్ పట్టణంలోని 8వ వార్డులోని ఎమ్మెల్యే కాలనీలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజుద్దీన్, కౌన్సిలర్లు జోడు శంకర్, జగన్నాథుల శ్రీను, తుమ్మ రమేశ్, రేవెల్లి మహేశ్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు అయూబ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఖాజా ఖంరొద్దీన్, మానికరౌతు శంకర్, రుద్రబట్ల సంతోష్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు గడ్డం మల్లన్న, జడల మల్లేశ్, గిరెల్లి లక్ష్మణ్, చింతల శ్రీనివాస్, నెన్నల మహేశ్, తుమ్మ శ్రీనివాస్, నెన్నల భీమయ్య, కొప్పుల ప్రభాకర్, కొప్పుల రవి, లపాక నారాయణ, ఆరీఫ్, కోమటిపల్లి రమేశ్, ఎనగందుల ప్రశాంత్, రామడుగు విష్ణు, గడ్డం కిరణ్, కముటం మనోహర్, తగరం అశోక్, చకినారపు రాజేశ్, వేముల మహేందర్, కొండపర్తి వెంకటరాజం, నిమ్మల సంతోష్, రాసపాక శ్రీశైలం, తగరం శంకర్, బోగె భారతి, తదితరులున్నారు.

**వివేక్ కొనుగోలు రాజకీయాలు చేస్తున్నాడు..**

చెన్నూర్ రూరల్, నవంబర్ 16: కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామి నాయకులను, కార్యకర్తలతో కొనుగోలు రాజకీయాలు చేస్తున్నాడని జడ్పీటీసీ మోతె తిరుపతి, ఎంపీపీ మంత్రి బాపు ఆరోపించారు. చెన్నూర్ మండలంలో ప్రభుత్వ విప్, చెన్నూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ ఆదేశాల మేరకు మండలంలో ప్రచారం చేశారు. మండలంలోని సుద్దాల, కత్తరశాల, కొమ్మెర, ఆస్నాద్, ఎర్రగుంటపల్లి, శివలింగాపూర్, అక్కెపల్లి, కిష్టంపేట, నాగాపూర్, రచ్చపల్లి, ఆస్నాద్, పొక్కూర్ గ్రామాల్లో ప్రచారాలను చేపట్టారు. కాంగ్రెస్ నాయకులు పలువురిని భయాభ్రాంతులకు గురి చేసి డబ్బు ఆశ చూపించి వారికి బలవంతంగా కాంగ్రెస్ కండువా కప్పుతున్నారని పేర్కొన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మడం లేదని, ప్రజలంతా కేసీఆర్ వైపు ఉన్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెల దామోదర్ రెడ్డి, వైస్ ఎంపీపీ వెన్నపురెడ్డి బాపురెడ్డి, సర్పంచులు బుర్ర రాకేశ్ గౌడ్, కుక్కడపు నరేందర్, అన్నల మానస, మాడ సుమలత, రత్న మంజుల, పాగె రాజమల్లు, పోలు అర్చన, అయిత పార్వతి, ఉప సర్పంచ్ నస్కూరి శ్రీనివాస్, సోషల్ మీడియా వారియర్స్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**జైపూర్‌లో..**


జైపూర్, నవంబర్ 15: మండల కేంద్రంతో పాటుగా మండలంలోని కాన్కూర్, టేకుమట్ల, కుందారం, శెట్‌పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గురువారం గడప గడపకూ ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.


**క్యాతనపల్లి మున్సిపాలిటీలో..**

రామకృష్ణాపూర్, నవంబర్ 16: క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 21వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకురాలు పూరెల్లి రాజేశ్వరీ దంపతులు, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో బుధవారం రాత్రి చేరారు. వీరికి ఎమ్మెల్యే బాల్క సుమన్ తన స్వగృహంలో గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు డా. రాజారమేశ్ బాబు, పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్‌గౌడ్, వార్డు కౌన్సిలర్లు పార్వతి విజయ, జాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**మందమర్రి మండలంలో..**

మందమర్రి రూరల్, నవంబర్ 16: మందమర్రి మండలంలోని వెంకటాపూర్‌లో జడ్పీటీసీ వేల్పుల రవి ఆధ్వర్యంలో గ్రామంలోని ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మవద్దని, వారివి ఆచరణ సాధ్యం కాని హామీలని ఆరోపించారు. నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు.


జైపూర్ : ప్రచారం చేస్తున్న నాయకులు


మందమర్రి రూరల్ : ప్రచారం చేస్తున్న నాయకులు

## బాల్క సుమన్‌కు నాయీ బ్రాహ్మణుల మద్దతు


బాల్క సుమన్‌కు మద్దతు తెలుపుతున్న నాయీ బ్రాహ్మణులు

మందమర్రి, నవంబర్ 16: మందమర్రి పట్టణంలోని నాయీబ్రాహ్మణులు బీఆర్ఎస్ చెన్నూర్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌కు జై కొట్టారు. స్థానిక పాత బస్టాండ్ ఏరియాలోని సంఘం భవనంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు బీఆర్ఎస్ అభ్యర్థి, విప్ సుమన్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు

## రామకృష్ణాపూర్‌లో ఫ్లాగ్ మార్చ్

రామకృష్ణాపూర్, నవంబర్ 16: రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. 50 మంది మందమర్రి సర్కిల్ పోలీస్ సిబ్బంది, ఎఫ్. కంపెనీ సీఆర్‌పీఎఫ్ 213, ఉమెన్ బెటాలియన్ ఫోర్స్‌తో కలిసి ప్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కవాతులో ఏసీపీ సదయ్య, మందమర్రి సీఐ మహేందర్‌రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ జీ రాజశేఖర్, దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు, కాసిపేట్ ఎస్ఐ గంగారాం, మందమర్రి ఎస్ఐ హరిశేఖర్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## భీమారం మండల కేంద్రంలో..

భీమారం, నవంబర్ 16 : భీమారం మండల కేంద్రంలో ఆవుడం క్రాస్ రోడ్డు నుంచి బస్టాండ్ మీదుగా స్కూల్ రెడ్డికాలనీ మీదుగా 40 మంది శ్రీరాంపూర్ సర్కిల్ సిబ్బందితో ప్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కవాతులో జైపూర్ ఏసీపీ మోహన్, శ్రీరాంపూర్ సీఐ రమేశ్‌బాబు, భీమారం ఎస్ఐ రాజావర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూర్‌లో ముమ్మరంగా తనిఖీలు

చెన్నూర్‌టౌన్, నవంబర్ 16 : రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెన్నూర్ పట్టణ సీఐ వాసుదేవరావు పేర్కొన్నారు. చెన్నూర్‌లో బస్టాండు ప్రాంతంలో, లాడ్జిల్లో, వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## నిత్యావసర సరుకులు అందజేత

రామకృష్ణాపూర్, నవంబర్ 16: క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 6వ వార్డు చెందిన కల్లుపల్లి వీరమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించింది. గురువారం వీరమ్మ దశదిన కర్మను పురస్కరించుకొని బాధిత కుటుంబానికి బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం, నిత్యావసర సరులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్‌గౌడ్, పట్టణ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, నాయకులు గోపు రాజం, నీలం శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.

## పురుగుల మందుతాగి యువకుడి మృతి

భీమారం, నవంబర్ 16 : పోలంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అంకూశపూర్ గ్రామానికి చెందిన కొండగొర్ల మధుకర్ ( 29) ఈ నెల 14న కడుపు నొప్పి భరించలేక పురుగు మందు తాగాడు. దీంతో కుటుంబ సభ్యులు మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ 15 వ తేదీ రాత్రి మృతి చెందినట్లు ఎస్ఐ రాజావర్ధన్ తెలిపారు. భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి నలుగురు పిల్లలు ఉన్నారు.

## చెన్నూర్‌లో ఆర్టీసీ పెట్రోల్ బంక్ ప్రారంభం

చెన్నూర్, నవంబర్ 16: చెన్నూర్‌లో ఆర్టీసీ వారు బ స్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను మంచిర్యాల డీఎం రవీంద్రనాథ్ గురువారం ప్రారంభించారు. మొదటగా డీఎం రవీంద్రనాథ్ వాహనదారులకు పెట్రోల్ పోసి బంక్‌ను పారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో పట్టణ నడిబొడ్డున ఏర్పాటు చేసిన ఈ పెట్రోల్ బంక్‌ను వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎంఎఫ్ సుధాకర్, ఆర్టీసీ ఉద్యోగులు ముల్కల శేఖర్‌రెడ్డి, వీరబోయిన శ్రీనివాస్, రాజేశ్వర్, మొగిలి, సత్తయ్య, స్వామి, ఎస్ఎస్ నందం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.